ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 07 మే, 2024 | పేజీలు : 06


## బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకోవాలి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** వివిధ సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకోవడం ద్వారా సమస్యలను త్వరితగతిన పరిష్కరించవచ్చని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యా లయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పి ప్రజల నుండి 12 ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకుని, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, బాధితులకు పోలిసు స్టేషన్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు.

### ప్రకృతి విలయం...

# మామిడి రైతులకు ఎంఎల్ఎ ఓదార్పు



**ప్రజాపక్షం/కొడకండ్ల:** ఆదివారం రాత్రి ప్రకృతి విలయతాండవం చేయడంతో కొడకండ్ల మండలంలోని పలు గ్రామాలలో కొన్ని గంటలుగా అంధకారం నెలకొనడం, ఈదురు గాలులు, వర్షాలతో ఇబ్బందులు ఏర్పడడంతో విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సోమవారం గ్రామాలలోని దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించి బాధితులను ఓదార్చారు. మామిడితోట, వడ్ల రాశులను పరిశీలించిన ఎమ్మెల్యే కలెక్టర్, అధికారులతో మాట్లాడి త్వరితగిన పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని రైతులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా మండలంలోని రామవరం శివారు రామేశ్వరం బంటుగూడెం వద్ద కూనూరు సైదులు అనే రైతు ఎమ్మెల్యే వద్దకు వచ్చి తనకు జరిగిన నష్టాన్ని వివరిస్తూ విలపించగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి చలించిపోయారు.

రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అండగ ఉంటుందని బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, కొడకండ్ల గ్రామ పార్టీ అధ్యక్షులు రవీందర్, హక్య తండా గ్రామ అధ్యక్షులు చందులాల్, పాలకుర్తి యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, నాయకులు రోజా సురేష్, రాజు, శ్రీవర్ణ, నరసింహ, బిక్షపతి, జగన్‌రెడ్డి, వెంగళ రావు, దేశగాని నాగరాజు, రాము నాయక్, రాములు నాయక్, శ్రీవాణి, రాగ్యా నాయక్, రాజు, యాకు, ఎల్లయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీడియా ప్రతినిధులకు శిక్షణ శిబిరం



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు సోమవారం సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ హాల్ లో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఎన్నికల సంఘం నియామావళికి లోబడి ఎంసిసీ, ఎంసీఎంసీ (మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ), సోషల్ మీడియా తదితర అంశాలపై అవగాహన,శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో త్వరలో జరిగే లోక్ సభ ఎన్నికలలో ఎంసిసీ, ఎంసీఎంసీ, పెయిడ్ న్యూస్, సోషల్ మీడియా అంశాలపై మాస్టర్ ట్రైనర్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కూలంకషంగా వివరించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ ఛైర్ పర్సన్ గా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎంసిఎంసి కమిటీ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలకు ప్రి సర్టిఫికేషన్ అయిన తదుపరి మాత్రమే ప్రచురణ, పోస్ట్, ప్రసారం చేయాలని, కేబుల్ చాన్నేళ్లలో, సోషల్ మీడియా లో ప్రసారమయ్యే, పోస్టు చేయబడే అన్ని వార్తలు కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ లో 24X7 ఎంసీఎంసీ పర్యవేక్షిస్తుందన్నారు. అనంతరం ఎంసీఎంసి, సోషల్ మీడియాపై మీడియా ప్రతినిధుల సందేహాలను ఎంసీఎంసి, సోషల్ మీడియా బాధ్యులు, మాస్టర్ ట్రైనర్ నివృత్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో మీడియా నోడల్ అధికారి రాజు, ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



### నష్టపోయిన పంటలను

# పరిశీలించిన జిల్లా అధికారులు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ ఆదేశాల మేరకు జిల్లాలోని పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, లింగాలఘణపురం మండలాలలో ఆదివారం కురిసిన వడగండ్ల వర్షానికి నష్టపోయిన మామిడితోటలు, వరి, మొక్కజొన్న పంటలను జిల్లా వ్యవసాయ, ఉద్యానవశాఖ అధికారులు వినోద్‌కుమార్, కేఆర్ లత సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాలకుర్తి మండలంలోని వావిలాల గ్రామంలో పంట నష్టపోయిన రైతులతో సమావేశమై పంట నష్ట వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. దాదాపు 619 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. ఈ పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకటేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇవిఎంల కమిషనింగ్‌ను పూర్తి చేయాలి

ఈవీఎంల కమిషనింగ్‌ను అత్యంత జాగ్రత్తగా, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. స్థానిక సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో జరుగుతున్న ఈవీఎం, వీవీ ప్యాట్‌ల కమిషనింగ్ ప్రక్రియను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎలాంటి పొరపాట్లు లేకుండా కమిషనింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కమిషనింగ్ కేంద్రంలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో, ఆర్డీవో డి కొమురయ్య, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జెడ్పీ సీఈవో అనిల్‌కుమార్, తహశీల్దార వెంకన్న, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### ఇవిఎం మిషన్ల

# సప్లిమెంటరీ ర్యాండమైజేషన్



## 11 బ్యాలెట్ యూనిట్లు, 10 కంట్రోల్ యూనిట్లు కేటాయింపు

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** లోకసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం సమీకృత జిల్లా కార్యాలయల సముదాయంలో ఈవిఎం మిషన్లు సప్లమెంటరి ర్యాండమైజేషన్ ప్రక్రియ గర్తింపు పొందిన పార్టీలతో జిల్లా ఎన్నికల అధికారి మనుచౌదరి నిర్వహించారు. ఈసప్లమెంటరీ ర్యాండమైజేషన్‌లో జిల్లాలో నాలుగు నియోజకవర్గాలకు 11బ్యాలెట్ యూనిట్లు, 10 కంట్రోల్ యూనిట్లు, 20 వివి ప్యాడ్ల యూనిట్లను ఆయా నియోజక వర్గం ఎఆర్‌ఓలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే ఈవిఎం మిషన్లను పార్లమెంట్ ఎన్నికల జరిగే రోజువరకు సంబంధిత ఎఆర్‌ఓ పరిధిలోని శాసన నియోజక వర్గం కేంద్రాల్లో స్ట్రాంగ్ రూంలో భద్రపర్చి పోలింగ్‌లో ఉపయోగిస్తారు. ఈకార్యక్రమంలో భారతీయ జనత పార్టీ ప్రతినిధి సిహెచ్ విజయ్‌కుమార్, బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి మల్లేశం, ఎలక్షన్ సూపరింటెండెంట్ మధుసూదన్, ఎలక్షన్ డిటి శ్రీనివాస్, ఆపరేటర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమే... సంక్షేమ పథకాలకు మంగళమే



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలుచేయకుండా మోసం చేసిన కాంగ్రెస్‌పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌లు పిలుపునిచ్చారు. మండలంలోని శ్రీనిధి గార్డెన్‌లో సోమవారం నిర్వహించిన మండల విస్తృత స్థాయి సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. దేశానికి అన్నం పెట్టే స్థాయి నుండి పంటలు ఎండిపోయాయన్నారు. పచ్చని మాగాని గల తెలంగాణ మళ్లీ కరువు దుర్భర పరిస్థితులలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.పాలకులు మాత్రం తమకేం పట్టనట్లుగా ఉన్నారని ఆరోపించారు. ఆరు గ్యారంటీ మాయమాటలతో మోసం చేసిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. భువనగిరి ఎంపీగా బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ మాట్లాడుతూ ఎంపీగా తనను గెలిపిస్తే మీకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్, మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షులు బొడిగెం చంద్రారెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు మద్దికుంట రాధరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ షబ్బీర్, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## చామల గెలుపే మా లక్ష్యం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపే మా లక్ష్యమని కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీరెడ్డి, మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మండలంలోని గోపాల్‌నగర్, చిన్నరామన్‌చర్ల గ్రామాలలో కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం చామల కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపు కోసం కావ్యశ్రీరెడ్డి, బాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని ఉపాధి హామీ కూలీలతో ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాల్‌నగర్ గ్రామశాఖ అధ్యక్షులు ఘనపురం నగేష్, చిన్నరామన్‌చర్ల గ్రామశాఖ అధ్యక్షులు నిమ్మ కర్ణాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పిన్నింటి బాపురెడ్డి, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి, పాల్గొన్నారు.

## బూర నర్సయ్యగౌడ్‌ను ఎంపీగా గెలిపించాలి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** భువనగిరి బీజేపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలుపే లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుందని జనగామ నియోజకవర్గ ప్రబరి హరిగౌడ్, బీజేపి మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరి బీజేపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు మద్దతుగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలం నుండి భారీగా బీజేపి శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా రావడం జరుగుతందని, మరోసారి నరేంద్రమోదీని పీఎం చేయాల్సిన సంకల్పంతో ప్రతి కార్యకర్త పని చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నవీన్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్, సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ గద్ద రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కనకయ్య, రాంబాబు, రాజశేఖర్, సాయి, రమేష్, భాస్కర్, పాల్గొన్నారు.

## ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్:** పార్లమెంటు ఎన్నికలను పకడ్బంధీగా నిర్వహించాలని పార్లమెంటు ఎన్నికల పరిశీలకులు ఐఏఎస్ బండారి స్వాగత్ రన్వీర్ చంద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలోని స్ట్రాంగ్ రూమ్‌లు, ఈవీఎం కమిషనింగ్ కార్యక్రమం, బ్యాలెట్ ఓటింగ్ పెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో భాంగా ఈవీఎంల కమిషన్ చేయు ప్రక్రియ నందు ఎన్నికల కమిషన్ నుంచి వచ్చిన సూచనలు తూచా తప్పకుండా పాటించాలని బ్యాలెట్ యూనిట్ నందు బ్యాలెట్ పేపర్‌ను పొందుపర్చడంలో, వీవీ ప్యాట్ నందు అభ్యర్థులు గుర్తులకు సంబంధించిన పేపర్‌ను జాగ్రత్తగా పొందుపర్చి ఈవీఎంలను ఎన్నికలకు సిద్ధం చేయాలన్నారు. బ్యాలెట్ ఓటింగ్ కేంద్రంలో ఎన్నికల సిబ్బందికి, బ్యాలెట్ ఓటు వేయడానికి వచ్చిన వారికి మౌళిక సదుపాయాలు ఉండేలా ఏర్పాటు బ్యాలెట్ పేపర్ తీసుకునేటప్పుడు ఎన్నికల నియమాలను పాటించాలని, ఇతర ఎన్నికలకు సంబంధించిన సూచనలు, సలహాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, అసిస్టెంటు ఎన్నికల అధికారి డీఎస్ వెంకన్న, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, సరస్వతి, డిప్యూటీ తహసీల్దారు రాజేష్‌కుమార్, ఆర్ఐ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీలకు ఓటుతో బుద్ధి చెప్పాలి




**ప్రజాపక్షం/గీసుకొండ:** ఈనెల 13న జరుగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ 16వ డివిజన్ పరిధిలోని ధర్మారం, జాన్‌పాక, కీర్తినగర్, గరీబ్‌నగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలతో గ్రామాల వారీగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఎజెండా లేకుండా మంత రాజకీయాలు చేసే బీజేపీలకు పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో నాలుగు నెలలకే బీఆర్ఎస్ ప్రభుత్వం లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రజల ఆశీస్సులతో పదేళ్లు బీఆర్ఎస్ పాలన జనరంజకంగా సాగిందన్నారు. తెలంగాణ ద్రోహులైన కాంగ్రెస్, బీజేపీలకు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. బోగస్ హామీలతో అధికారం దక్కించుకొని హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసి ఇప్పుడు ఎలా ఓటు అడుగుతారని విమర్శించారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో డాక్టర్ మారెపల్లి సుధీర్ కుమార్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ సుంకరి మనీష శివకుమార్, డివిజన్ అధ్యక్షుడు పోగుల సంజీవ, మాజీ మార్కెట్ చైర్మన్ చింతం సదానందం, మాజీ మార్కెట్ డైరెక్టర్ గోలి రాజయ్య, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం తిమ్మంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు శానం నిర్మల ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం ఇంటింటికి వెళ్లి తలుపు తట్టి ఆడపడుచులను కలసి రాష్టంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు చేస్తున్న అభివృద్ధి 6 గ్యారంటీ పథకాలు ప్రజలకు వివరిస్తూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే ముందుగా బలరాం నాయక్‌ను భారీ మెజార్టీ తో గెలిపియ్యాలని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు మహిళలకు ఉచిత బస్సు ఉచిత విద్యుత్ ఆరోగ్యశ్రీ సబ్సిడీ గ్యాస్ సిలిండర్ చాలా ఉన్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారు పార్లమెంట్ ఎన్నికల తర్వాత అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు 2లక్షల రుణమాపి మహిళలకు నెలకు 2500 రూపాయలు అమలు చేస్తారని కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే నిలబెట్టుకుంటుందని సీతక్కను ఏవిదంగా ములుగులో గెలిపించుకున్నామో పార్లమెంట్ ఎన్నికలలో బలరాం నాయక్ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చిన్నపెల్లి రాంబాబు, ప్రధాన కార్యదర్శి బోడ బొర్రయ్య, సీనియర్ నాయకులు ఆక సతీష్, దికొండ కాంతారావు శానం సత్యం, చిన్నపెల్లి నరసింహారావు, మైపాలాలయ్య, బసరికాని నాగార్జున, చిన్నపెల్లి స్వామి, బంబోతుల మురళి, బోలుగొండు సందీప్ పాల్గొన్నారు.

## మోడీ నాయకత్వాన్ని బలపర్చాలి



**ప్రజాపక్షం/దామెర:** నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపర్చాలని మోడీ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియచేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు పగడాల కాళీప్రసాద్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని ఊరుగొండ, దుర్గంపేట, దమ్మన్నపేట గ్రామాల్లో పనికి ఆహార పథకానికి ఊరుగొండ పెద్ద చెరువులో పనిచేస్తున్న మూడు గ్రామాల ప్రజలను కలిసి మోడీ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. ఈ సందర్భంగా మోడీ సంక్షేమ పథకాల కరపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జంగిలి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు గురిజాల శ్రీరాంరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పగడాల మధూకర్, శక్తి కేంద్ర ఇన్‌ఛారిజ గోగుల సమ్మిరెడ్డి, గండు పరశురాం, బూత్ అధ్యక్షుడు రాజు, సాంబారి చరణ్, అన్వేష్, మనోజ్, విగ్నేష్, శ్రీను, సుధాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/జఫర్గడ్:** జఫర్గడ్ బ్యాంక్ ఆఫ్ బరోడా మినీ బ్యాంక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్టేషన్‌ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు మంచాల ఎల్లయ్య అన్నారు. మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ ఆవరణలో బ్యాంక్ ఆఫ్ బరోడా వారి సౌజన్యంతో బ్యాంక్ ఆఫ్ బరోడా మినీ బ్రాంచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ బరోడా స్టేషన్‌ఘనపూర్‌లో ఉండడం వల్ల జఫర్‌గడ్ మండల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వచ్చిందని మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మినీ బ్యాంక్ ద్వారా ప్రజలు లావాదేవీలు సులువుగా చేసుకోవచ్చన్నారు. కావున అందరు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు అన్నబోయిన బిక్షపతి, గ్రామ ప్రజుల, బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ట్రాన్స్ జెండర్స్



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ బందెల సాంబయ్య ఇంటివల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వారి కుటుంబానికి తమ వంతుగా సహాయం చేయడానికి ఏటూరునాగారం మండలానికి చెందిన ట్రాన్స్ జెండర్స్ ముందుకొచ్చారు. సాంబయ్యది నీరుపేద కుటుంబం ఒక అమ్మాయి ఒక అబ్బాయి అని తెలుసుకొని మృతుని కుటుంబానికి చాలా మంది దాతలు సహాయం చేశారు. ఈ సమాజంలో మేమున్నాం అని వారి వంతు సహాయంగా 6000 రూపాయలు పిల్లలకు అందజేసీ మానవత్వం చాటుకున్నారు. ఇంకా ఎవ్వరైనా దాతలు ఉంటే నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని ట్రాన్స్ జెండర్స్ కోరారు. ఈ కార్యక్రమంలో ఈసం ఇందు లహరి ఇంద్రజ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



**ప్రజాపక్షం/నల్లబెల్లి :** తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల పాలు చేసి అభివృద్ధిని కుంటుపడేసిందని నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి అన్నారు . సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు చల్లా శ్రీనివాస్‌తో పాటు శనిగరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రాజీనామా చేసి నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు . ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి ,నల్లబెల్లి పిఎసిఎస్ డైరెక్టర్ బత్తిని మహేష్ ,పార్టీ నాయకులు మర్రి రాజు , వైనాల అశోక్ ,అఖిల్ ,మోహన్ ,ఏలియా ,కృష్ణ ,సిద్ధూ ,పవన్ పాల్గోన్నారు .

## ఎన్నికల నిర్వహణలో ఇవిఎం, వీవీ ప్యాట్ల కమిషనింగ్ ఎంతో అవసరం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఎన్నికల నిర్వహణలో ఈవీఎం, వీవీప్యాట్ల కమిషనింగ్ ఎంతో కీలకమని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్‌చంద్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఈవీఎం, వీవీ ప్యాట్‌ల కమిషనింగ్ ప్రక్రియను సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఏఆర్వో, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌లతో కలిసి వారు పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా బండారి స్వాగత్ రణ్వీర్‌చంద్ మాట్లాడుతూ కమిషనింగ్ చేసేముందు ప్రతి ఈవీఎం, వీవీ ప్యాట్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ వెంకటేశ్, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులను ఆదుకుంటాం ఎమ్మెల్యే యశస్విని



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఆదివారం సాయంత్రం వీచిన బలమైన ఈదురుగాలులకు, వడగండ్ల వర్షానికి మొక్కజొన్న, మామిడికాయలు రాలడంతో పాటు ఇండ్లు కూలిపోయాయన్న సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సోమవారం పాలకుర్తి మండలంలోని వావిలాల, మంచుప్పుల, గుడికుంట తండాలను సందర్శించి బాధితుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాకలెక్టర్, అధికారులతో మాట్లాడి నష్టపరిహారంపై నివేధిక అందజేయాలని ఆదేశించారు. రైతులెవరు అధైర్య పడొద్దని, మీ అందరికి అండగా ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బలమైన ఈదురు గాలులతో పాటు వడగళ్ల వర్షానికి మామిడి రైతులకు అపార నష్టం వాటిల్లిందరి పేదల ఇండ్లు ఈదురు గాలులకు లేచిపోవడంతో పాటు కూలిపోయాయని బాధితులందరినీ ఆదుకునేందుకు సత్వర చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, సీనియర్ నాయకులు నిరంజన్‌రెడ్డి, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి సుధీర్‌కుమార్‌ని గెలిపించాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** వరంగల్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని చెన్నూరులో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్, బీజేపి పార్టీలు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం ఆదివారం రాత్రి వీచిన ఈదురుగాలులకు వావిలాల, మంచుప్పుల, గుడికుంట తండాల్లోని గ్రామాలలో మామిడి తోటలను, ఇండ్లను పరిశీలించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి,పాల్గొన్నారు.

### బలరాం నాయక్‌ను

# అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండలం నరసింహ సాగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తాతినేని హరికృష్ణ అధ్యక్షతన సమావేశం జరుగగా ముఖ్య అతిధులుగా మండల ఇంచార్జి పూజారి సురేందర్ బాబు హాజరై గ్రామస్తులతో మాట్లాడుతూ రేపు జరగబోయే బైక్ ర్యాలీ ప్రోగ్రామును తప్పకుండా అందరూ పాల్గొని ఆ యొక్క కార్యక్రమమును విజయవంతం చేయవలసిందిగా అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో లో కాంగ్రెస్ పార్టీని మన అభ్యర్థి అయినటువంటి పోరిక బలరాం నాయక్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్యారెంటీ కార్డులో పొందుపరచినటువంటి అంశాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను అందిపుచ్చుకొని కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో ఏదైతే అధికారంలోకి తీసుకొచ్చింద్రు అదే రీతిలో దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి మన రాహుల్ గాంధీ ని ప్రధానిని చేసుకున్నట్లయితే పేద



ప్రజలు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ముందు చూపుతో అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్ కుమార్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటెబోయిన నరసింహారావు, సీనియర్ నాయకులు లోకసత్యం, రాసకొండ చిన్న వెంకన్న, అన్నాల వెంకన్న, కొంగరి వచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ తోనే గ్రామాల అభివృద్ధి

**ప్రజాపక్షం/కౌడిపల్లి:** మండల కేంద్రంతో పాటు తిమ్మాపూర్ కుషన్ గడ్డ, వెంకట్రావుపేట్ సలాబత్పూర్ గ్రామాలతో పాటు లంబాడి తండాలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పార్టీ అధ్యక్షులు రామా గౌడ్, ఎంపీపీ రాజు నాయక్, సిడిసి మాజీ చైర్మన్ దుర్గారెడ్డి, వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా, నాక్సన్పల్లి సర్పంచ్ ఎల్లం ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా బీఆర్ఎస్ కేసీఆర్ బలపరిచినఅభ్యర్థి వెంకటరామిరెడ్డిని గెలిపించి పార్లమెంటుకు పంపించాలని, ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 సంవత్సరాలు జరిగేని అభివృద్ధి ఈ పది సంవత్సరాలు మాజీ ముఖ్యమంత్రి మన కేసీఆర్ చేసి చూపించారని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఆసరా పింఛన్లు లంబడి తండలను గ్రామ పంచాయతీలుగా చేశారని ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేసి ప్రజల హృదయాల్లో కేసీఆర్ చిరస్థాయిలో నిలిచిపోయారని



కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ఎన్నికలలో హామీ ఇచ్చి నెరవేర్చలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసపూరిత మాటలను ప్రజలు నమ్మి కాంగ్రెస్ ను ప్రజలు ఓటు వేశారని ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ నాయకులు కుద్బో ద్దీన్, రైలాపూర్ ఎంపీటీసీ స్వప్న కిషోర్ గౌడ్, అమర్ సింగ్, కౌడిపల్లి యువ నాయకులు పోల నవీన్ కుమార్, బి.మనోహర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ప్రతాప్ గౌడ్, కుషన్ గడ్డ తాజా మాజీ సర్పంచ్ లావణ్య మోహన్, మాజీ ఎంపిటిసి శంకర్ గౌడ్, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను వీడి బిజెపిలోకి మాజీ సర్పంచ్‌లు

**ప్రజాపక్షం/పాపన్నపేట:** బిఆర్ఎస్ పార్టీని వీడి బిజెపి పార్టీలోకి మాజీ సర్పంచులు ను మెదక్ ఎంపీ అభ్యర్థి మాధవిని రఘునందన్ రావు కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల కేంద్రమైన పాపన్నపేట మాజీ సర్పంచ్ ఇమ్మానియేల్, నామ్మాపూర్ మాజీ సర్పంచ్ గుడ్డి అంజయ్య, పొడ్చన్‌పల్లి మాజీ సర్పంచ్ జ్యోతి సంజీవరావు లు సోమవారం మెదక్ లోక్ సభ కార్యాలయం మాసాయిపేట్ లో వారు బిజెపి పార్టీలో చేరారు. మాజీ సర్పంచులు మాట్లాడుతూ, భారత దేశాన్ని నరేంద్ర మోడీ ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపిన మోడీ గెలుపు కోసం పనిచేయాలని నిశ్చయించుకొని పార్టీలో చేరినట్లు వారు వెల్లడించారు. మోడీ గారి పథకాలకు ఆకర్షితులై ప్రజలు పార్లమెంటు అభ్యర్థి రఘు



నందన్ రావు గెలిపించుకోవాలని నిర్ణయించుకున్నారన్నారు. పార్టీ గెలుపును ఎవరు ఆపలేరు అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షులు బి కొండ రాములు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి, ఉపాధ్యక్షులు బొక్కలభాగేష్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలు చేయండి

**ప్రజాపక్షం/కొహెడః** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఓట్లు అడిగే ముందు సంక్షేమ పథకాలను అమలు చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు కొహెడ ఎంపీటీసీ ఖమ్మం వేంకటేశం స్వరూప పత్రిక సమావేశంలో విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారెంటీలు అంటూ ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చిన విధంగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సైతం గ్యారెంటీల పేరుతో మరో మోసానికి సిద్ధంగా ఉన్నారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజలను వంచించి నట్టేట ముంచడమే తప్ప కాంగ్రెస్ పార్టీతో ప్రజలకు ఒరిగేదేమి లేదని అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్న ఇచ్చిన ఆరు గ్యారెంటీలకే దిక్కుమొక్కు లేదని ఫ్రీ కరెంట్ అంటూ ఒక్కో ఇంటికి వేల రూపాయల కరెంట్ బిల్లుల మోత మోగిస్తున్నారని, రుణమాఫీ, నాలుగు వేల పింఛన్, మహిళలకు 2500, 15వేల రైతు భరోసా కూలీలకు 12వేల సహాయం ముచ్చట జాడేలేదన్నారు.ఈ కార్యక్రమంలో పిల్లి నర్సయ్య, జాలిగం రమేష్, గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్, కంది సత్యనారయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తింపు

**ప్రజాపక్షం/వెంకటాపూర్:** వెంకటాపూర్ మండల కేంద్రంలో కుష్టు వ్యాధిగ్రస్తున్ని గుర్తించినట్లు ములుగు జిల్లా డిపిఎంఓ



సాంబయ్య తెలిపారు. లెప్రసీ సర్వేలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని సబ్ సెంటర్ పరిధిలో 15 మందిని పరీక్షించగా అందులో ఒక కుష్టు వ్యాధిగ్రస్తున్ని గుర్తించినట్లు ఆయన వెల్లడించారు. అవసరమైన మందులను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, ఏఎన్ఎంలు స్వప్న, కనకలక్ష్మి, ఆశా వర్కర్లు మాధవి, సౌజన్య, సరోజన, శోభ, ఇందిరా, కవిత, పాల్గొన్నారు.

## మధును భారీ మెజార్టీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/కొండపాకః** కొండపాక మండల కేంద్రంలోని దుద్దెడ, బంధారం, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దుతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ లింగారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లికార్జున్, మండల యూత్ ప్రెసిడెంట్ పర్శా రాములు, మండల కోఆర్డనేటర్ చిరంజీవి, మాజీ మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ చిన్న శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మహదేవ్, దుద్దెడ పార్టీ ప్రెసిడెంట్ అఖిల్, వెంకటేష్, శ్రీనివాస్, వెంకటి, శ్రీకాంత్, భాస్కర్, నూరొద్దీన్, రాజు, గంగాధర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కాంగ్రెస్ నాయ



కులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంతోపాటు అంకుశాపూర్, కొత్త తండా, బంజరుపల్లి, మాన్సింగ్ తండా, బొజ్జ తండా, జాల్బాయితండా, గుదిబండ తండాలలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వంద రోజుల్లోనే మహాలక్ష్మి పథకం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, ఉద్యోగాల భర్తీ వంటివి చేపట్టిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి అండగా ఉండి భారీ మెజార్టీ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి, జిల్లా నాయకులు అర్జుల మధుసూధన్‌రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్, బృంగి శివ కుమార్, ఇంద్రారెడ్డి, లక్ష్మి నారాయణ, ఎర్రబెల్లి పోచయ్య ,దామెర లూకా, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం



**ప్రజాపక్షం/రాయపర్తి:** పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని మైలారం బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబెర్ అశ్రఫ్ పాషా, పిఏసిఎస్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, మాజి ఉప సర్పంచ్ బాధ సారయ్య, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, గుగులోత్ చందు నాయక్, బాధ సుధాకర్, ఈదులకంటి సంపత్ రెడ్డి, గాడిపెల్లి రాములు, గబ్బేట కొమురయ్య, చిర్ర బిక్షపతి, భోజ్య నాయక్, ఈర్ల యాకయ్య, బాధ రవి, బోయిని పెద్దులు, బోయిని కుమార్, బాధ సంపత్, తాటికాయల ఐలయ్య, చేన్నంగి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తుంది. సోమవారం మెదక్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హరిత నర్సింగ్ రావు ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు సంక్షేమం,అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో పేద ప్రజలకు న్యాయం చేస్తుందని అన్నారు. ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఎంపీ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీ ఎన్నికల్లో హస్తం పార్టీ మెదక్ సీటు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, గంగాధర్, సాదిక్ అలీతో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలి



**ప్రజాపక్షం/మెదక్ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికలలు 2024 విధుల్లో పాల్గొనే ఉద్యోగ ఉపాధ్యాయులు కొంతమంది ఫారం 12 సమర్పించినప్పటికీ పోస్టల్ బ్యాలెట్ అందలేదని వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పోచయ్య,అసోసియేట్ అధ్యక్షులు శివప్రసాద్, రామాయంపేట మండలాధ్యక్షుడు గొర్రె శీను తదితరులు బ్యాలెట్ నోడల్ అధికారి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస రావుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. శ్రీనివాస్ రావు వెంటనే స్పందించి ప్రతి ఒక్క ఉద్యోగ ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే సౌకర్యం 8వ తేదీ వరకు కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారని జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు తెలిపారు.

## ఖైదీలకు లీగల్ అవేర్‌నెస్ క్యాంప్ కార్యక్రమం

**ప్రజాపక్షం/జనగామటౌన్:** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ డి రవీంద్ర శర్మ, తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ హైధరాబాద్ వారి ఆదేశంతో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి విక్రం సోమవారం సబ్‌జైల్‌ను సందర్శించడం జరిగింది. సబ్ జైల్లో ఉన్న ఖైదీలకు లీగల్ అవేర్‌నెస్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు ఖైదీలతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. జైల్లో ఉన్న ఖైదీలకు తప్పకుండా అడ్వకేట్లు ఉండాలని లేదంటే తక్షణమే ఉండేటట్లు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌లకు ఆదేశించారు. ఖైదీలకు సరైన వైద్యం అందేలా చూడాలని అక్కడి వైద్యులతో మాట్లాడారు.

# గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ నాయకులు కోరారు.సోమవారం మండలంలోని కుదురుపల్లి,బెగ్లూర్ గ్రామాలలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటి పరిశ్రమలు,శాసన సభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు,యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు ఆయా గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలకు మజ్జిక ప్యాకెట్లు పంపిణీ చేసి గడ్డం వంశీ కృష్ణకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.ఎన్నికల అనంతరం ఇచ్చిన హామిల ప్రకారం 2 లక్షలు రుణ మాఫీ,ఉపాధి హామీ కూలీలకు 4 వందలు కూలీ,ప్రతి మహిళకు ఏటా లక్ష రూపాయలు,పంటలకు కనీస మద్దతు ధర హామీ చట్ట బద్దత,ఆరోగ్య భీమా 25 లక్షలు వైద్య సహాయం ,30 లక్షల ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.ఈ నెల 13 న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గడ్డం వంశీ కృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారురు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజ బాపు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, ఎంపిపి రాణీ బాయి రామా రావు,జడ్పిటీసీ గుడాల



అరుణ శ్రీనివాస్,ఫ్యాక్స్ చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్కం అశోక్, మండల ఉపాధ్యక్షుడు కోట సమ్మయ్య,మండల అధికార ప్రతినిధి బుర్రి శివ రాజ్, సీనియర్ నాయకుడు వామన్ రావు,వర ప్రసాద్, ముల్కల పోచమల్లు, మల్లా గౌడ్,చల్ల సమ్మి రెడ్డి, ఆకుల రాజయ్య, తిరుపతి, జయంత్, ఉప సర్పంచ్‌లు దొడ్ల అశోక్, గోగుల లక్ష్మ ణ్, గోగుల ప్రవీణ్,సిద్ధి శంకర్, మాదరి మధు తదితరులు పాల్గొన్నారు.

## సభల సక్సెస్ వెనకాల కారణాలు ఇవేనా?

**ప్రజాపక్షం/నెక్కొండః** ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కేంద్రంలో అధికారాల్లో ఉన్న బిజెపి పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మొన్నటి వరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ మూడు పార్టీలు పోటీ పడి సమావేశాలు, సభలు, కార్నర్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్క పార్టీ సమావేశం 100కు 100 శాతం విజయవంతం అవుతున్నాయి. దీనితో రాజకీయ పరిశీలకులు ఒకింత ఆలోచనలో పడ్డారు. అయితే ఈ సమావేశాల విజయానికి అసలు కారణం ఏంటంటే ఆ సమావేశాలకు హాజరైన ప్రజలను అడిగితే మేము పార్టీ మీటింగ్‌కు రావడం మాత్రం నిజమే కానీ పార్టీపై అభిమానంతో కాదు కూలీ తీసుకొని వస్తున్నామంటూ మహిళలు, పురుషులు, బహిరంగంగానే చెబుతున్నారు. మహిళలకు 300, కూల్‌డ్రింగ్స్, పురుషులకు రూ.300తో పాటు మద్యం తాగించడం, ఎలాగూ వేసవి కాలంలో పనులు లేక ప్రజలు ఊరికనే ఇంటి వద్ద ఉంటున్నారని అయితే ఉదయం ఉపాధిహామీ పనులకు వెళ్ళి సాయంత్రం మాత్రమే ఈ సమావేశాలకు వస్తున్నారు. కూలీలను దృష్టిలో పెట్టుకొని సమావేశాలు సాధ్యమైనంత వరకు అన్ని రాజకీయ పక్షాలు సాయంత్రం వేళల్లో ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నారు. సభల సక్సెస్‌లతో విజయం మాది అంటూ విర్రవీగే నాయకులకు ఓటింగ్ నాటి ఓటరు నిర్ణయం ఎలా ఉంటుందో అది వారికి తెలియాలి ఏది ఏమైనా నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్యనే పోటీ ఉంటుందని విశ్లేషకుల అంచనా, ఓట్ల లెక్కింపు నాడు తెలుస్తుంది. పార్టీల భవితవ్యం ఎదురు చూడాల్సిందే సభల సక్సెస్‌తో సంకలు కొట్టుకోవడం అవివేకం, ఓటింగ్ శాతం పెంచుకుంటేనే విజయ అవకాశాలపై నమ్మకాలు పెంచుకోవచ్చని విశ్లేషకుల అభిప్రాయం.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/కౌడిపల్లి:** మండల పరిధిలో ముట్రాజ్ పల్లి రాజీపేట్ వెంకటాపూర్ ఆర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు మాజీ వైస్ ఎంపీపీ సున్నం సతీష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి అనంతరం ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుకు గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రచార కార్యదర్శి చార్ల శ్రీనివాస్ గౌడ్, గోల్ల మల్లేష్ యాదవ్, రాజిపేట తాజా మాజీ సర్పంచ్ లింగం గౌడ్, కాంగ్రెస్ నాయకులు ముట్రాజ్ పల్లి మాజీ ఉపసర్పంచ్ వెంకటేశం, అజారుద్దీన్, మహమ్మద్, గాండ్ల కృష్ణ, సుంకె సత్యనారాయణ, శ్రీకాంత్, యాదగౌడ్, వెంకటేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 33/11 కెవి సబ్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని కుందారం గ్రామంలోని 33/11కేవీ సబ్‌స్టేషన్‌ను ఎన్పీడీసీఎల్ సీజీఎం కమర్షియల్ ప్రాజెక్టు డైరక్టర్ ఇంచార్జి సదర్‌లాల్ సబ్‌స్టేషన్‌ను సోమవారం అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు. పవర్ ట్రాన్స్‌ఫార్మర్, ఎర్తింగ్, సబ్ స్టేషన్ లాక్‌బుక్‌లను వారు పరిశీలించారు. అనంతరం సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ డీఈ లక్ష్మి నారాయణ, ఎంఆర్‌టి జనగామ డీఈ విజయ్‌కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ శంకరయ్య, విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 12 శాతం రిజర్వేషన్ పేరిట మైనార్టీలను మభ్యపెట్టిన కెసిఆర్

**ప్రజాపక్షం/గజ్వేల్:** ఓట్ల కోసం బిజెపి మతం పేరిట రాజకీయం చేస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నట్లు రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లాకోత్వాల్, రాష్ట్ర వక్స్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ విమర్శించారు. సోమవారం గజ్వేల్ లో నిర్వహించిన మైనార్టీ సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరై డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్లు భూంరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ తో కలిసి వారు ప్రసంగించారు. దేశంలో భిన్న మతాలు, భిన్న కులాలు సోదర భావంతో కలిసి ఉండే వాళ్లను మంత పేరుతో విడదీస్తూ రాజకీయాలు చేస్తున్నట్లు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో సెక్యులర్ పాలన కొనసాగిస్తు అన్ని వర్గాలకు పెద్ద పీట వేసి ఆదుకుందని స్పష్టం చేశారు. ఆయితే బిజెపికి మరోసారి అధికారం అప్పగిస్తే రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు ఎత్తివేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మైనార్టీలు ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని, లేని పక్షంలో భవిష్యత్తు తరాలు క్షమించమని పేర్కొన్నారు. దివంగత వైయస్సార్ హయాంలోమైనార్టీలకు రాష్ట్రంలో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించగా, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 12 శాతం రిజర్వేషన్ పేరిట మైనార్టీలను మభ్యపెట్టి కెసిఆర్ పదేళ్లపాటు ఓటు బ్యాంకు రాజకీయాలు చేసిందని తెలిపారు. మైనార్టీ నేతలు



సయ్యద్ మతిన్, సమీర్, షరీఫ్, ఎగ్బాల్, సర్దార్ ఖాన్, అజ్గర్, డాక్టర్ వహీద్ , సాజిద్ బేగ్, పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అంక్షా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మద్దూరి మల్లా రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మోనగారి రాజు, రాములు గౌడ్, మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, నంగునూరి సత్యనారాయణ, కో ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కళ్ళకల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు,మాజీ వార్డు సభ్యులు వీరబోయిన నరేష్ ముదిరాజ్,ఎండి ముస్తఫా, ఐఎఫ్టియు ప్రెసిడెంట్ ఎండి గులాం, నాయకులు వీరబోయిన శివ కృష్ణ ముదిరాజ్ లతోపాటు మరో 15 మంది సోమవారం తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు,మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో సరైన గుర్తింపు లేకపోవడంతో అసంతృప్తికి గురై, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎలక్షన్ రెడ్డి, వైస్ ఎంపీపీ విటల్ రెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ పాల్గొన్నారుపాల్గొన్నారు.

## కడియం కావ్యకి భారీ మెజార్టీ అందించాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యకు నియోజకవర్గం నుండి అదిక మెజార్టీని అందించాలని నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఎల్లరాయిని, తొర్రూరు, వల్మిడి, లక్ష్మి నారాయణ పురం, విస్నూర్ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె హాజరై మాట్లాడుతూ దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే కడియం కావ్యని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. పేదల సంక్షేమం కోసం పాటుపడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్య



క్షుడు జలగం కుమార్, ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, ఆయా గ్రామాల పార్టి అధ్యక్షులు చిలువేరు బాల రాజు, నీరటి చంద్రయ్య, యాకయ్య, నాయకులు పోగు శ్రీనివాస్, కుమార్, మల్లారెడ్డి, కృష్ణమూర్తి, సంపత్, భాస్కర్, ప్రభాకర్, యాదగిరి, సుధాకర్, సోమ నారాయణ, రవీంద్రరావు, పి ఐలయ్య, యాకస్వామి, సోమన్న, దామోదర్‌రెడ్డి, పాల్గొన్నారు.

# జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్‌కి కంచుకోట

**ప్రజాపక్షం/మునిపల్లి :** రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి సురేష్ షెట్కార్ మద్దతుగా అందోల్ నియోజకవర్గంలో ని మునిపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు . జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభాన్ని చాటేలా కార్యకర్తలు సిద్ధం కావాలని మంత్రి పిలుపు నిచ్చారు. అందోల్ నియోజకవర్గం అభివృద్ధికి సుమారు 500 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. సింగూరు ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృది చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న సింగూరు ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రాంతంలో రిసార్ట్ ల ఏర్పాటు అనువైన ప్రాంతంగా ఉందన్నారు. మునిపల్లి లోని ఉప ముఖ్య మంత్రిగా ఉన్న కాలంలో మహిళా రెసిడెన్షియల్ కళాశాలలో ఏర్పాటుచేశామన్నారు. నియోజకవర్గంలో మెరుగైన మైలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలను రూపొందించామన్నారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన వాగ్దానాలను , ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. అందోల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ భారీ మెజార్టీ లభించేలా కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ కార్యకర్తలను కోరారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పారీట అభ్యర్థి సురేష్ షెట్కార్, మాజీ జెడ్పిటీలు రామ్ రెడ్డి, అసద్ పటేల్, శ్రీశైలం, స్వామి, మండల ఎంపీటీసీలు విజయ సుదాకర్ రెడ్డి ,శివశీల మల్లన్న, రాధా బాయి, బాలకృష్ణ జోషి, బి పాంగు మాజీ సర్పంచులు అంజిరెడ్డి, మజీద్ ,బి ప్రభాకర్ ,శివానంద్ సంగమేశ్వర్, ఎన్ వీరన్న, పి. వీరన్న, వెంకట్రాములు, నారాయణ తో పాటు మండల యూత్, కాంగ్రెస్ అధ్యక్షుడు పి రాజు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , ముఖ్య నాయకులు , వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా వారయర్స్ కార్యకర్తలు పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యుత్ ప్రమాదాల నుండి రక్షించుకుందాం



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** విద్యుత్ ప్రమాదాల నుండి రక్షించుకుందామని ఎన్పీడీసీఎల్ సీజన్ కమర్షియల్ ఇంచార్జి సదర్‌లాల్ అన్నారు. మండల కేంద్రంలోని సెక్షన్ ఆఫీస్‌లో విద్యుత్ భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సదర్‌లాల్ పాల్గొని మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ బావుల వద్ద వర్షం కురిసినపుడు స్తంబాలను గానీ, కరెంటు వైర్లను, సౌటర్ డబ్బాలకు గానీ తాకరాదని తాకితే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. కావున అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి నారాయణ, ప్రభావతి, ఏడీఈ శంకరయ్య, సబ్ ఇంజనీర్లు ఝాన్సి, సోనియా, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మాపై కాదు.. బిఆర్ఎస్ మనుగడపై సమీక్షించుకోండి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** మాజీ మంత్రి సిద్ధిపేట ఎంఎల్ఏ హరీష్ రావు కాంగ్రెస్ పార్టీ అంతర్గత విషయాలను కాకుండా బిఆర్ఎస్ పార్టీ మనుగడపై సమీక్ష చేసుకోవాలని కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మండలంలో జరిగిన బిఆర్ఎస్ రోడ్ షోలో కాంగ్రెస్ నాయకునికి ఇచ్చిన హామీ నెరవేర్చలేని వారు ఆరు గ్యారంటీలు ఎలా నెరవేరుస్తారని మాట్లాడిన హరీష్ రావు, మీ బిఆర్ఎస్ పార్టీపై దృష్టిపెడితే మంచిదన్నారు. వరంగల్‌లో ఓడిపోయే పార్టీలో తాము ఉండమని అభ్యర్థులు వెళ్లిపోయారని, కరీంనగర్‌లో వినోద్ కుమార్ కనీసం డిపాజిట్ వచ్చే పరిస్థితి లేదన్నారు. గ్యారెంటీలు ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, 5వందలకు గ్యాస్ పథకాలు అమలవుతున్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు, దళితుల మూడెకరాల భూమి, రుణమాఫీ వంటివి అమలు చేసారా? అని ప్రశ్నించారు. గతంలో పేదల ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లే ఇప్పటికి ఉన్నాయని, ఎన్నికల తరువాత తెలంగాణలో బిఆర్ఎస్ మనుగడ ప్రశ్నార్థకమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నాల మురళి, నేతుల మోహన్, పూర్ణచందర్, అంబాల రాజు, మణిదీప్ పాల్గొన్నారు.

## నీలం మధును భారీ మేజార్టీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/సధాశివపేటః** ఇండియా కూటమి అభ్యర్థి మెదక్ పార్లమెంట్ నుంచి నీలమధును భారీ మేజార్టీతో గెలిపించాలని సోమవారం నాడు సిపిఐ పార్టీ కార్యవర్గ సమావేశంలో నిర్ణయించడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం తాజుద్దీన్ షఫి సీపిఐ పట్టణ కార్యదర్శి పి .వినోద తెలిపారు. ఈ సందర్బంగా నరేంద్ర మోదీ అధికారం చేపట్టి పది సంత్సరాలవుతున్నప్పటికి ఈ దేశ అభివృదద్ది ఎక్కడ జరగలేదన్నారు. మనోతాన్మదం హెచ్చుగా పెరిగిపోయింది. నిరుద్యోగం మరింత ఎక్కువై పోయిది సంవత్సరానిక రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన మోడీ ఉన్న ఉద్యోగం కూడా తొలగించారన్నారు. ఉద్యోగులందరిని రోడ్లపైకి వచ్చే విధంగా తయారు చేశారన్నారు. యూపీ బీహార్ లాంటి రాష్ట్రాలలో అక్కడ మైనార్టీలు ఎస్సీ ,ఎస్టీ బిసి ల పైన నిత్యం ఏదో ఒక సాకుతో అత్యాచారం జరుగుతూనే ఉన్నాయన్నారు. అంటే వారికి అనుకూలంగా ఉన్న మనువాధ రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకోవడమే బిజేపి లక్ష్యమ అందుకని ఈ దేశం ప్రజాస్వామ్యం చాలా ప్రమాదంలో ఉందన్నారు. దాని కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపైన ఉందన్నారు. అందుకే ఈ దేశంలో కాంగ్రేస్ పార్టీ మరో సారి కేంద్రంలో అధికారులు చేపట్టాలంటే మెదక్ పార్లమెంట్ నుండి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపిచాలని మీ అందరికి సిపిఐ విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పూలమ్మ, లక్ష్మి రాజమ్మ, బి ఫాషా వహీదా రహిమా సీమ అసలు లక్ష్మి పోచయ్య యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు హన్మకొండలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రచారం



**ప్రజాపక్షం/హన్మకొండ :** వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ప్రచార కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో జరిగే ప్రచార కార్యక్రమంలో పాల్గొననున్నందున సీఎం పర్యటనను విజయవంతం చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో సాయంత్రం స్థానిక వెయ్యి స్థంబాల గుడి నుండి హన్మకొండ చౌరస్తా వరకు నిర్వహించనున్న రోడ్ షో ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం హన్మకొండ చౌరస్తాలో జరిగే కార్నర్ మీటింగ్‌లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగం ఉంటుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని తిలకించడానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## బిజెపిలోకి భారీ చేరికలు



**ప్రజపక్షం/నిజాంపేట్ :** రామాయంపేట, నిజాంపేట, లోని నార్లపూర్, లక్ష్మాపూర్, కత్రియల్ నుండి, రామాయంపేట మున్సిపాలిటీ లోని యువకులు, మహిళలు, బిఆర్ఎస్ నుండి వార్డు మెంబర్ అముద రాజు, నాయకులు సిద్దరమి రెడ్డి నిజాంపేట్ జెడ్పిటిసి, మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్ పంజ. విజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో 300మంది బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు గారి చేతుల మీదుగా మాసాయిపేట పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీ లోకి చేరటం జరిగింది. దేశంలో నరేంద్ర మోడీ గారు చేస్తున్న అభివృద్ధి నీ చూసి, సేవా సుపరిపాలన నీతివంతమైన పరిపాలనతో దేశ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, నవత్ రాజేంద్రప్రసాద్, విజయ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబద్ధాల కవల పిల్లలు బిజెపి కాంగ్రెస్

**ప్రజాపక్షం/నర్సాపూర్ః** నర్సాపూర్ పట్టణంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లోసోమవారం ఆయనమీడియాతో మాట్లాడుతూ పది సంవత్సరాల బిజెపి ఐదు నెలల కాంగ్రెస్ పరిపాలన చెప్పడానికి ఏమీ లేదని ఎన్నికల సమయంలో ప్రజలకు మాయమాటలు చెప్పి గ్లోబల్ ప్రచారం చేస్తూ టిఆర్ఎస్ పై బురద జల్లుతూ ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ 6 గ్యారంటీ అమలు చేస్తున్నామని అబద్ధపు మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అమలు చేసిన గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ వెళ్లి ఓట్లు అడగాలని లేకుంటే అదే గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ ఓట్లు అడుగుతుందని దీనికి కాంగ్రెస్ నాయకులు.సిద్ధమని సవాల్ విసిరారు మెదక్ జిల్లా కీర్తిని ఆకాశానికి ఎత్తి చాటిన కేసీఆర్‌ను తిట్టడం సరికాదని కేసీఆర్ పాలన సౌలభ్యం కోసం కొత్తగా జిల్లాలను ఏర్పాటు చేస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలను రద్దు చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి పై తప్పుడు వీడియోలు సృష్టించిన బిజెపి యువ మోర్చా నాయకులపై పటాన్చెరువు పోలీస్ స్టేషన్ లో ఇప్పటికే కేసు నమోదు అయిందని వారు గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో ఈ ఎన్నికల్లో తెలంగాణ కోసం పాటుపడి పోరాటం



ఈ ఎన్నికల్లో తెలంగాణ పోరాటం చేసి పాటుపడిన టిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బలపరిచిన టిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసమే మెదక్ జిల్లా ప్రజలు తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి అభ్యర్థి వెంకటరామిరెడ్డి, మున్సి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి, అభ్యర్థి వెంకటరామిరెడ్డి మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, మున్సిపల్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీముద్దీన్, కోఆప్షన్ సభ్యులు మనసూర్, సింగరాయపల్లి గోపి, జడ్పిటిసి బాబ్యానాయక్, మండల అధ్యక్షులు భోగ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, సత్యం గౌడ్ గౌరె వెంకట్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటు మృతుడికి ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** పిడుగు పడి మృతి చెందిన రైతు బాస బుల్లయ్య కుటుంబానికి కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో దహన సంస్కారాల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి సీతక్క ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, మండల అధ్యక్షులు చిటమట రఘు సూచనలమేరకు మండల ఏటూరునాగారం మండలంలోని ఓడ వాడ గ్రామంలో ఆదివారం బస బుల్లయ్య రైతు అకాల వర్షం ఈదురు గాలులు వర్షం కురుస్తుండడంతో తన కళ్ళల్లోకి బరకాల కప్పడానికి తన కుమారుడితో కలిసి బరకాలు కప్పుతుండగా అకస్మాత్తుగా పిడుగు పడి రైతు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. వారి కుమారుడికి తీవ్ర గాయాలు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిటమట రఘు,జిల్లా నాయకుడు ఎరబెల్లి మనోజ్ ఉపాధ్యక్షులు గుడ్ల దేవేందర్, ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, మండల మాజీ పిసిసి వైస్ చైర్మన్ దేవుల పల్లి విజయకుమార్, పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే, మాట తప్పని కాంగ్రెస్ వల్లే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలోఇంటింటిప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కురుమ నాగయ్య, బలరాం జైపాల్, మహేష్, శ్రీనివాస్, బ్రహ్మం తదితరులున్నారు.

## కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిది మొదటి స్థానమే




**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించేందుకు జోష్‌తో పనిచేస్తున్నారని ఆ పార్టీ ఎంపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో హుస్నాబాద్ నియోజవర్గ స్థాయి బూత్ ఎజెంట్ల సమావేశం నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణలో పది నుండి పన్నేండు సీట్లకు పైగా గెలబోతుందని ధీమా వ్యక్తంచేసారు. మోజారీటి సీట్లు బిజెపి గెలుస్తుందని తెలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీని అప్రతిష్టపాలు చేయాలని తప్పుడు ప్రచారాలు, వీడియో మార్ఫింగ్‌లు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌కు వేస్తే తమ పరిస్థితి గ్యారంటీలు అమలు కావడంలేదని, పెనం మీదినుండి పొయ్యిలో పడ్డట్లెందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. రానున్న ఆరు రోజులు బిజెపి పార్టీని గెలిపించేందుకు కార్యకర్తలు ఉత్సహంగా పనిచేయాలన్నారు. అనంతరం ఎల్కతుర్తి మండలానికి చెందిన 8మంది తాజా మాజీ సర్పంచులు బిజెపిలో చేరగా బండి సంజయ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, మాజీ ఎంఎల్‌ఏ నందీశ్వర్ గౌడ్, రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, మాచర్ల కుమార స్వామి, గండు సారయ్య, ఊసకోయిల కిషన్ పాల్గొన్నారు.

## మధును భారీ మెజార్టీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/కొండపాక:** కొండపాక మండల కేంద్రంలోని దుద్దెడ, బంధారం, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దుతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ లింగారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లికార్జున్, మండల యూత్ ప్రెసిడెంట్ పర్శారాములు, మండల కోఆర్డనేటర్ చిరంజీవి, మాజీ మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ చిన్న శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మహదేవ్, దుద్దెడ పార్టీ ప్రెసిడెంట్ అఖిల్, వెంకటేష్, శ్రీనివాస్, వెంకటి, శ్రీకాంత్, భాస్కర్, నూరొద్దీన్, రాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వార ఓటు హక్కు వినియోగించుకున్న జిలా కలెక్టర్



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మచుచౌదరి ఓటర్ ఫెసిలెటర్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కలెక్టర్ మనుచౌదరి రంగారెడ్డి జిల్లా చేవేళ్ల పార్లమెంటి నియోజకవర్గం పరిధిలో శేరిలింగం పల్లి అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో తన ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా గజ్వేల్ ఐవోసిలో వినియోగించుకున్నారు. ఆనంతరం ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం ఓటర్ ఫెసిలెటర్ సెంటర్‌లో అన్ని సదుపాయాలను పరిశీలించారు. ఓటర్ ఫెసిలెటర్ సెంటర్‌లో అన్ని సదుపాయాలతో ఏవ్వరికి ఏలాంటి ఇబ్బంది కలుగకుండ స్వేఛ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట గజ్వేల్ ఏఆర్ఓ బన్సిలాల్ ఉన్నారు.

# కాంగ్రెస్, బిజెపి మోసాలపై ఇంటింటికి వెళ్లి చర్చ పెట్టాలి

**ప్రజాపక్షం/పర్వతగిరి:** కాంగ్రెస్, బీజేపీ మోసాలపై ఇంటింటికి వెళ్లి చర్చ పెట్టాలని మాజీ మంత్ర ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పర్వతగిరి మండల పరిధిలోని 14 ఎంపీటీసీ గ్రామాల్లో బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి మారిపెల్లి సుధీర్‌కుమార్ అభ్యర్థి గెలుపు కోసం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయా గ్రామాల్లో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి అమలు చేయడం చేతకాక ప్రతిపక్షాల మీద నెపం వేస్తూ కాలయాపన చేస్తుందన్నారు. మండలంలోని చెరువుకొమ్మతండాకు చెందిన మాజీ సర్పంచ్ దారావత్ దేశిరాం, రావూరు గ్రామానికి చెందిన తుమ్మటి లక్ష్మీ నారాయణ, చెరుకుతండా, ఇస్లావత్ తండా, తుక్యతండా, బాజుతండాలకు చెందిన లంబాడీలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలపై ప్రజలకు నమ్మకం పోయిందని తెలంగాణ ప్రయోజనాలు, హక్కులు కాపాడేది బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. అనంతరం చింతనెక్కొండ గ్రామానికి చెందిన జీడి మల్లయ్య కొద్ది రోజుల క్రితం మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలంగాణ హక్కులు కాపాడేది బీఆర్ఎస్ మాత్రమే మాజీ శాసనసభాపతి సిరికొండ మధుసూదనచారి మండలంలోని దౌలత్‌నగర్, చింత నెక్కొండ గ్రామాల



బీఆర్ఎస్ బూత్ స్థాయి సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ శాసనసభాపతి సిరికొండ మధుసూదనచారి పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రైతు బంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి , కేసీఆర్ కిట్ అన్ని పథకాలు ఆగిపోయాయి. వరంగల్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

## నేడు హన్మకొండలో భారత్ బచావో సదస్సు

**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** భారత్ బచావో ఆధ్వర్యంలో హన్మకొండ సుబేదారిలోని అసుంత భవన్‌లో మంగళవారం సాయంత్రం 3 గంటల నుండి 7 గంటల వరకు సదస్సు నిర్వహిస్తున్నట్లు భారత్ బచావో జిల్లా బాధ్యులు డాక్టర్ ఎం.వెంగళ్ రెడ్డి, డాక్టర్ మార్క శంకర్ నారాయణ తెలిపారు. ఈ సదస్సులో రాజ్యాంగ పరిరక్షణకై ప్రమాదంలో భారత రిపబ్లిక్ పౌరుల పాత్ర అనే అంశంపై ప్రముఖ ఆర్ధిక వేత్త పరకాల ప్రభాకర్, కేంద్ర ప్రభుత్వ ఆర్ధిక విధానాలువైఫల్యాలు అనే అంశంపై ప్రొఫెసర్ కోదండరాం ప్రసింగిస్తారని తెలిపారు. ఈ భారత్ బచావో సదస్సులో ప్రత్యేక ఆహ్వానితులుగా భారత్ బచావో జాతీయ నాయకులు డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్, గాదె ఇన్నయ్య పాల్గొననున్నట్లు వారు తెలిపారు. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, దేశ సమగ్రతను, లౌకిక వాదాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత అందరిపై ఉందని, ఈ క్రమంలో భారత్ బచావో ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు విధ్యార్థులు, యువకులు, మేధావులు, రచయితలు, కళాకారులు, ప్రజాస్వామిక వాదులు, సామాజిక ఉద్యమ కారులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

**ప్రజాపక్షం/సంగెం:** వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని తీగరాజుపల్లి, సోమ్లాతండా, తిమ్మాపురం, కొత్తగూడెం, గాంధీనగర్, నర్సానగర్ గ్రామాల్లో కాంగ్రెస్ బూత్ స్థాయి సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే రేవూరి హాజరై మాట్లాడుతూ.. ప్రతీ కార్యకర్త సైనికునిలా పనిచేసి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కళావతి, మండలాధ్యక్షుడు మాధవరెడ్డి, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి జనగాం రమేశ్, నరహరి, పాషాతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 17వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్ ఆధ్వర్యంలో కడియం కావ్య గెలుపుకై ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు, ఆరు గ్యారంటీలు ప్రజలకు వివరిస్తూ కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



## ధళితబంధు రాకుండా చేసింది కడియం శ్రీహరినే:

**ప్రజాపక్షం/వేలేరు:** గతంలో బిఆర్ఏస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా ధళితుల అభ్యున్నతికోసం ప్రవేషపెట్టిన ధళిత బంధును అడ్డుకున్నది స్టేషన్‌ఘన్‌పూర్ ప్రస్తుత ఎంఎల్ఏ కడియం శ్రీహరినేనని వేలేరు బిఆర్ఎస్ యూత్ మండలఅధ్యక్షుడు గోవింద సురేష్ అన్నారు సోమవారం వేలేరు మండలకేంద్రంలోని అమ్రుత వాటర్ కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన విలేకరులసమావేషంలో మాట్లాడారు కడియం శ్రీహరి ధళితుల పాలిట ధళిత ద్రోహిఅని ఆయన నియోజకవర్గంలో ఏఒక్క ధళితున్ని ఎదుగనీయనీయక పోవడమేకాకుండా మాజీఎంఎల్ఏ డా,టిరాజయ్యకు టికెట్ రాకుండా,చేసి ఆయనే బిఆర్ఎస్‌పార్టీ టికెట్ తెచ్చుకొని బిఆర్ఎస్ గుర్తుపై గెలిచి తనకూతురు స్వలాభంకోసమే బిఆర్ఎస్ పార్టీని కార్యకర్తలను మోసం చేసి కాంగ్రెస్ గూటిలో చేరారని ఆయన నియోజక వర్గానికి చేసింది ఏమీలేదని ఆయన ధళిత ద్రోహి ఆయనను నమ్మి నియోజకవర్గంలో ఎవ్వరూ ఓటు వేయరని అన్నారు. కార్యక్రమంలో గోవింద సురేష్,జోగు ప్రసాద్,కొయ్యడ అశోక్,మోతె మొగిళి,సూత్రపు సంపత్, ఫరూక్, కరుణాకర్, సూత్రపు సంపత్, బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి అభివృద్ధి పథకాలు

**ప్రజాపక్షం/శివ్వంపేట:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే ప్రతి ఇంటికి అభివృద్ధి పథకాలు చేరుతాయని టిపిసిసి లీగల్ సెల్ హుమెన్ రైట్స్ కన్వీనర్ తాళ్ల రాజు గౌడ్ అన్నారు. రాష్టంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా మండల కేంద్రమైన శివ్వంపేటకు విచ్చేసిన టీపీసీసీ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్ కన్వీనర్ తాళ్ల రాజుకు శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈసందర్భంగా టీపీసీసీ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్ కన్వీనర్ తాళ్ల రాజు మాట్లాడుతూ కేంద్రంలో గాని, రాష్ట్రంలో గాని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే పేదలకందే సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి ఇంటికి చేరుతాయన్నారు. మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా పాలనలోనే అర్హులందరికీ సంక్షేమ ఫలాలు తప్పకుండ అందుతున్నాయన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నీలం మధు భారీ మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, బానూరి నారగౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, జంగం వెంకటేష్,తిరుపతి రాథోడ్,పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలి



**ప్రజాపక్షం/గణపురం:** ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నాయకులు కలిసికట్టుగా కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. వారందరికీ ఎమ్మెల్యే గండ్ర సత్తన్న కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ప్రతి నాయకుడు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలన్నారు.అదేవిధంగా మన పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజారిటీతో గెలిపించి తద్వారా నియోజకవర్గానికి ఇంకా ఎక్కువ అనిధులు తెచ్చుకునే విధంగా మీ అందరి సహకారం కావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి, బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ సీనియర కాంగ్రెస్ నాయకుడు గడ్డం శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో భారీగా ఎత్తున చేరారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ బలం రోజు రోజుకు పుంజుకుంటుందని సబ్బండ వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకే మద్దతు తెలుపుతుందని, కడియం కావ్య గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నుంచి సుమారు 500 మంది ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. 55వ డివిజన్ సీనియర్ నాయకుడు గడ్డం శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో భీమారం నుంచి బీఆర్ఎస్‌కు చెందిన సుమారు 300 మంది మహిళా నాయకులు, కార్యకర్తలు, యువకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు కుమార్, డైని, అరుణ్, వరుణ్, సుమంత్, యాదవ్‌తో పాటు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.